# పత్రికా ప్రకటన

## 380 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన ముఖ్యమంత్రి

వియంఆర్డిఏ, డిసెంబర్ 28: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వియంఆర్డిఏ ద్వారా 380 కోట్ల రూపాయలతో చేపడుతున్న పలు పనులకు శనివారం శంకుస్థాపనలు చేశారు. రూ.56.55 కోట్ల రూపాయలతో చేపట్టనున్న కైలాసగిరి అభివృద్ధి పనులకు, 88 కోట్లతో కాపులుప్పాడ లో 15ఎకరముల విస్తీర్ణం లో చేపట్టనున్న నేచురల్ హిస్టరి పార్క్ అండ్ మ్యూజియం , 40 కోట్ల రూపాయలతో బీచ్ ఫ్రంట్ నందు ఇంటెగ్రటెడ్ మ్యూజియం, 37 కోట్ల రూపాయలతో కైలాసగిరి పై నిర్మించనున్న ప్లానేటోరియమ్ పనులకు కైలాసగిరి పై శంకుస్థాపన గావించారు. డా.వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ నందు 80 కోట్ల తో రూపాయలతో సిరిపురం నందు చేపట్టబోయే ముల్టీ లెవెల్ కార్ పార్కింగ్, 80 కోట్ల తో రాం నగర్ వద్ద చేపట్టనున్న వాణిజ్య సముదాయానికి 22.43 కోట్లతో మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లు, 42.34 కోట్ల తో పి.సి పి.ఐ.ఆర్ రహదారులకు శంకుస్థాపన గావించారు.

డా.వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ నందు స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి విగ్రహం పదాల వద్ద పుష్పాలతో అభిషేకించి నివాళులర్పించారు. అనంతరం మ్యూజికల్ ఫౌంటెన్ వద్ద కొంత సేపు ఉంది దేశభక్తి గీతాలతో కూడిన ఫౌంటెన్ నృత్యాన్ని తిలకించారు. పలు ప్రాజెక్టుల పై తయారుచేసి ప్రదర్శించిన సూక్ష్మ చిత్రాన్ని

తిలకించారు. వియంఆర్డిఏ,  జీవీఎంసీ కమిషనర్లు కోటేశ్వర రావు, సృజన ప్రొజెక్టుల పై ముఖ్యమంత్రి కి వివరించారు.

ముఖ్యమంత్రి గారికి వియంఆర్డిఏ  ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు స్వాగతం పలికారు. అనంతరం  జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో  రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, ముత్తంశెట్టి శ్రీనివాస రావు,  పార్లమెంట్ సభ్యులు విజయసాయి రెడ్డి, ఎంవివి సత్యనారాయణ,  సత్యవతి,  జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ , పలువురు శాసన సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

జారీ; పి.ఆర్.ఓ, వి.ఎం.ఆర్.డి.ఏ